

జయలక్ష్మీ ఆర్ట్స్ వారి

తాళిబొట్టు



కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం నిర్మాత
టి. మాధవరావు కె. వెంకట్రామరాజు

1970

పూర్ణారిలీజ్

తారాగణం

కృష్ణ	విజయనిర్మల
కృష్ణంరాజు	విజయలలిత
పద్మశ్రీ నాగయ్య	సూర్యకాంతం
రాజబాబు	రమాప్రభ
సాక్షిరంగారావు	జ్యోతిలక్ష్మి
పెరుమాళ్లు	రాధాకుమారి

కాకరాల, రాళ్లబండి కామేశ్వరరావు, పంచాది స్వామి, కాంతశ్రీ, నల్లమాని విశ్వనాధం, చలపతిరావు, రామచంద్రరావు, నారాయణరాజు, జయరాజు, శ్రీరాజు, బోనం ఆంజనేయులు, కె. కె. శర్మ, బొడ్డపాటి, వెంకట్రాజు, గణేశ్, భూకైలాస్, కొప్పరపు సరోజిని, సత్యవతి, జగన్నాథ్, మరియు రవీంద్ర.

అతిథినటుడు – బాలయ్య.

"త్రాలి బొట్టు"

• కథా సంగ్రహము •

లలిత నిర్మల వరసకి అక్కాచెల్లెళ్లు. లలిత తండ్రి పక్ష వాతం వచ్చి మంచంలో పడ్డాడు. తల్లి కాంతం ఉద్యోగం చేసి యిల్లు పోషిస్తుంది. నిర్మల అనాధ. లలిత కాలేజికివెళ్ళి చదువు కుంటోంది. నిర్మల యిల్లు దిద్దుతుంది.

అదేకాలేజీ స్టూడెంటు కలవారి అబ్బాయి మోహన్‌తో స్నేహమవుతుంది లలితకు. వారిస్నేహం ప్రేమగా మారుతుంది. షికార్లు డిన్నర్లు సాగిపోతూ వుంటాయి. అది పసిగట్టిన నిర్మల అరటి ఆకులాంటి ఆడదాని జీవితాన్ని గూర్చి లలితను హెచ్చ రిస్తుంది. అందుకు ఫలితంగా నాగరికతావ్యామోహంగల కాంతం చేత నిర్మల చీవాట్లు తింటుంది.

లలిత ప్రేమని గుళ్లో పెళ్ళిగామార్చి మోసం చేస్తాడు మోహన్. పర్యవసానంగా అతని ప్రతిరూపం మాత్రం ఆమెలో పెరగ సాగింది. ఆ పీడ వదలించుకోమని డాక్టర్ని యేర్పాటు చేసి చక్కాజారుకుంటాడు మోహన్. ఆమె మనసు దానికంగీక రించదు. సరాసరి మోహన్ వున్న చోటికి వస్తుంది. అతను మధువునిషాలో మరొక మగువతో ఖుషీగా వుంటాడు. ఇదేమిటని

అడుగుతుంది. 'నీతో అవసరం తీరింది. ఆ అవతారం ముగిసింది' అని సమాధానం చెబుతాడు.

లలిత హతాశ అయి యింటికి తిరిగి వస్తుంది. గత్యంతరంలేక ఆత్మహత్యకు పూనుకుంటుంది. నిర్మల రక్షిస్తుంది. కుటుంబగౌరవంతో పాటు రెండు ప్రాణాలు కాపాడటానికి ఆమెను తీసుకుని యిల్లు విడిచి వెళ్ళిపోతుంది.

లలిత బిడ తల్లి అయింది. వారుంటున్న సత్రంలోనే ఒక రౌడీ నిర్మలమీద అత్యాచారానికి పూనుకుంటాడు. ఈ సమాజంలో ఒంటరి స్త్రీకి రక్షణలేదని తెలుసుకొని ఆరాత్రికి రాత్రే లలిత, నిర్మల పసిబిడ్డతో రైలెక్కుతారు. దారిలో పాప పాల కోసం రైలు దిగుతుంది లలిత. ఇంతలో రైలు వెళ్ళిపోతుంది. తల్లీ బిడ్డా వేరైపోతారు. రైల్లో నిర్మల చేతిలో బిడ్డను చూచి ఆ సంగతి కాంతానికి ముందుగానే చేరవేస్తాడో ప్రబుద్ధుడు.

ఇంటికి చేరిన లలితను నిగ్గదీస్తూ వుంటుంది కాంతం. అనాధాశ్రయంలో పాపను చేర్చి అప్పుడే నిర్మల అక్కడికి వస్తుంది. ఆనింద తనమీదే వేసుకొంటుంది. కాంతం ఆమెను మెడబట్టి బయటకు గెంటుతుంది. ఎలా అయినా లలిత జీవితం

కాపాడాలని—ఆమెను ప్రేమించిన మోహన్ యింట్లోనే అతని తండ్రి సేవ చెయ్యడానికి కుదురుతుంది. అక్కడే తనకి పరిచయస్తుడైన మురళిని చూస్తుంది. మోహన్ తండ్రే మురళిని చిన్నప్పటి నుంచీ పెంచాడు. అతనే ఆయింటికి పెద్దకొడుకు.

ఆ యింట్లో నిర్మల కొక స్థానం ఏర్పడుతుంది. నిర్మల మురళి ప్రేమించుకొంటారు. తండ్రికూడ వారి ప్రేమను ఆమోదించి పెళ్ళిజరిపిద్దామనుకొంటాడు. అప్పుడే మోహన్‌కికూడా లలిత సంబంధమే తీసుకొస్తాడు ఒకపెళ్ళిళ్ల పేరయ్య. ఆ సమయంలోనే అనాథాశ్రమంలో పెరుగుతున్న లలిత పాపను చూడటానికి వెళ్ళిన నిర్మలని చూస్తాడు మురళి. ఆపాపే ఆమె పాలిట శాపం అవుతుంది. తనుకనని బిడ్డకి తల్లి అయి అసలు నిజం చెప్పలేక అనుమానింపబడి అవమానంతో ఆయింట్లో తన స్థానాన్ని కోల్పోతుంది. లలిత సంబంధాన్నే మురళికి ఖాయపరుస్తారు. లలిత పెళ్ళికి వొప్పుకోదు. తనకు యిదివరకే పెళ్ళి అయిపోయిందంటుంది. కాంతమ్మ లలితను చావగొట్టి చెక్కబొమ్మకు చీరకట్టినట్టు అలంకరించి తెచ్చికూర్చోబెడ్తుంది. పెళ్ళిఖాయం అవుతుంది.

లలితకు మోహన్‌కి పెళ్ళిజరుగుతుందని అనాధాశ్రమంలోని బిడ్డను తీసుకొని బయలు దేరింది నిర్మల. నిర్మలను బంధించాలని బయలుదేరుతాడు మోహన్.

మురళికి లలితకు వివాహం జరిగిందా ?

మోహన్ నిర్మలని బంధించ కల్గాడా ?

నిర్మల పెళ్ళికి వెళ్ళగలిగిందా ?

మోహన్ తండ్రి నిజం తెలుసుకొన్నాడా ?

సమాధానం ఉద్వేగపూరితమైన - ఉత్కంఠా భరితమైన పతాక సన్నివేశంలో చూడండి !

శుభం

పాటలు

పాట 1

రచన : ఆత్రేయ

పాడినవారు : ఘంటసాల

నిన్నరాతిరి నేను
కన్ను మూయగనే
కలలోన నా తాత కనిపించినాడు
కలతగా నలతగా కనిపించినాడు
జై హింద్ ! అన్నాను
రామ్ ధున్ పాడాను
పాడినా నా తాత బాధ పడాడు
పాడితే తన బాధ ఎక్కువన్నాడు
ఇంటింట దేవుడుగ నిలిపాము నిన్ను
వీధి వీధికి శిలావిగ్రహా లుంచాము
నూరేళ్ళ ఉత్సవాలూరూర జరిపాము
నిలబెట్టు తున్నాము నీ రామరాజ్యము
అనగానే నా తాత
అశ్రువులు రాల్చాడు
మామూలు మనుషులను మంత్రులను చేశాము

అవినీతి లంచాలు మామూళ్ళు చేశాము
మత విభేధాలను మసి చేయగా నెంచి
కొంపలంటించాము మంటలే రేపాము
నిరశన వ్రతములు నిత్యమూ చేశాము
నీ పేరు చెబుతూనె ఇన్ని చేస్తున్నాము
ఎందు కింకా నీవు బాధ పడతావు
ఇంతకన్నా మేము ఏమి చేస్తాము
అనగానే .... హా! రామ్! హా! రామ్!
ఆనాటి పిస్తోలు ఈ నాడు విన్నాను
ఆ నాటి రక్తమే ఈ నాడు కన్నాను
శాంతించు తాతా! దీవించు తాతా!
ఈ యేడు నీ కోర్కె లీడేరు నేమో
ఈ యేడు నీ మనుమ లెక్కువస్తారేమో!
శాంతించు తాతా! దీవించు తాతా!

పాట 2

రచన : ఆత్రేయ

పాడినవారు : ఘంటసాల, జానకి

చంపకు చారెడు కళ్ళున్నాయి
కళ్ళకు బోలెడు కలలున్నాయి

గుప్పెడు గుండెలో గంపెడు కోర్కెలు
గబగబ చప్పుడు చేస్తున్నాయి
ఆహా ఓహో లలా లలా లా

పిడికెడు నడుముకు పిరుదులు బరువై
అడుగడుగున ఊగింది
బారెడు జడ ఆరెంటికి జతగా
జరజర లాడుతు పాకింది
ఆహా ఓహో ఊహూ లలా

మూరెడు కొంగు దోరవయసును
మూసి పెట్టనని ఎగిరింది
పుట్టెడు సిగ్గు బుగ్గలనిండా
బుస బుస మంటూ పొంగింది
గుప్పెడు గుండెలో గంపెడు కోర్కెలు
గుబగుబ చప్పుడు చేస్తున్నాయి

ఇన్ని ఇన్నీ అందాలకు నీ
కన్నెతనమే, కావలి ఉన్నది
నాలుగు కళ్ళు కలవాలన్నది
కావలి నువ్వే కావాలన్నది

పాట 3

రచన : ఆత్రేయ
పాడినవారు : సుశీల

నా కన్నె తనంలో మత్తంతా
నీ కన్నుల కైపుగా మారుస్తా
నా పెదవుల పైని ఎరుపంతా
నీ ఎదలో వలపుగ రగిలిస్తా....

అందనపుడు నను పొందే టందుకే
బ్రతుకు తున్నదీ అంటావూ
అంది నంత నా అందం చూస్తూ
మరణించడమే మేలంటావూ
గాయం చేస్తూ మందును పూసే
కత్తులు నా కడగంటి చూపులు
గాయం హాయిగ వుంటుంది
మందు మతినే పోగొడుతుంది

నా మనసుకు నవాబు కావాలనీ
మాటకు గులాము వవుతావూ
గుండెకు ముల్లును గ్రుచ్చుకొనీ
గులాబీ నీ దని కలగంటావూ

పాట

నే నున్న ఖుషీలో – లేని నిషాలో
నా పేరే నమాజు చేస్తావు
నా మెడలో హారం అవుదామని
నా గడపకు తోరణమవుతావు

పాట 4

రచన : ఆత్రేయ

పాడినవారు : సుశీల, ఘంటసాల

ఎవరన్నారు నువు మగవాడివని
నేనంటాను నా పగవాడివని
అవునంటావా....కాదంటావా?
ఎవరన్నారు నిన్నాడదానివని
నేనంటాను నువు ఈడదానివని
అవు నంటావా....కాదంటావా?
ఎక్కడదానవో ఇక్కడకొస్తే
ఏడదానివో అనుకున్నా
దేవలోకపు సొగసులు తెస్తే
ఆడదానివే నువ్వన్నా
తెచ్చినదంతా నీకే యిచ్చి
ఈడదాన్ని నేనన్నా

నీ తోడు నాకు నీ తోడు చాలనీ
నీ నీడగనే ఉంటున్నా ॥అవునంటావా॥

నిలవేసే నీ మగసిరి చూచి
ఔరా! మగవాడనుకున్నా
నిలువునదోచే గడుసు తనానికి
అమ్మో! పగవాడనుకున్నా
పగవాడైనా బందీచేసే
పడుచుదనానికి బానిసనైనా
బ్రతుకంతా నీ బాసట నేనని
బాసే నీకూ చేస్తున్నా ॥అవునంటావా॥

పువ్వులవాడి పున్నమివేడి
నీలో నేను చూస్తూన్నా
పూర్వ జన్మల పుణ్యం పండిన పంటను నేడే కంటున్నా
నువ్వూనేను ఇలాగె ఉంటాం-లోకం ఉన్నా లేకున్నా
నూటికి కోటికి మనమే జంట-నిన్న నేడు రేపైనా
అహహా - ఓహోహో....

పాట 5

రచన : ఆత్రేయ
పాడినవారు : సుశీల

చిట్టీ చిట్టీ చేతుల్లో ఏముందో చెప్పుకోండి
చిన్నారి పాపలూ పొన్నారి బాబులు

చిన్నారి పాపలూ పొన్నారి బాబులు
ఏం లేదు
ఉందీ
చిట్టి చిట్టి చేతుల్లో ఉన్నవి గీతలూ
చిన్న చిన్న గీతలూ
గీతల్లో ఉన్నవి పెద్ద పెద్ద వూహలూ
పెరుగుతున్న ఆశలూ ॥చిన్నారి॥

నిదురించే వేళైనా
బిగియించిన పిడికిళ్ళు సడలించరు పాపలు
ఆ బిగువులోన చిగురించును
రాబోయే రోజులు
రామరాజ్య శోభలు ॥చిన్నారి॥

గాంధి తాత కన్నకలలు
నెహ్రూ మామ కోర్కెలు - నెరవేరని తలపులు
ఈ పాలుగారు చేతుల్లో
పండుతాయి పంటలూ-పసిడి పంటరాసులూ ॥చిన్నారి॥

దిక్కులేని పాపలపుడు దేశంలో ఉండరు
దీనులుగా ఉండరు
ఒక్క తల్లి బిడ్డలై మక్కువతో ఉందురు
మంచి పెంచుకొందురు ॥చిన్నారి॥

పాట 6

రచన : ఆత్రేయ
పాడినవారు : సుశీల

పాడమంటే పాడుతాను
నవ్వమంటే నవ్వుతాను
పాడమంటే పాడుతాను
పరవశించి పాడుకున్న పాతపాటలు మరచినాను
కొత్తపాటను పాడలేక గుండెలో శృతి చెరిపినాను
మమతలన్నీ వూడిపోయిన-మనసులో పోరాడి నేను
మనసు లేని మాటలేవో-పాటచేసి పాడుతాను ॥పా॥

చెక్క బొమ్మకు చీరకట్టి
పెళ్ళి ఆటలు ఆడినాను
నాడు ఆడిన ఆటపెళ్ళి
నేటి పెళ్ళిని ఆటచేసెను
మళ్ళి మళ్ళీ చేయలేనిది
పెళ్ళి ఒకటే ఆడదానికి
మార్చి మార్చి ఇవ్వలేనిది
మనసు ఒకటే జీవితానికి ॥పాడమంటే॥

కాంతి ప్రెస్, విజయవాడ-2.

P. Ramachandra Rao

నిర్మాణశాఖ

మాటలు - : ఆచార్య ఆత్రేయ
సంగీతం : కె.వి. మహదేవన్ (అసిస్టెంట్ : పుహళేంది)
డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ : ఎమ్.కె. రాజు L. C. & S. C.
కెమెరామ్యాన్ : మునీర్ అహ్మద్ D. F. T. C.
నృత్యాలు : హీరాలాల్, శేషు, రాజు
కళ : తోట (అసిస్టెంట్ భాస్కరరాజు)
కూర్పు : బి. గోపాలరావు
మేకప్ : రమేష్, సి. మాధవరావు, జె. మాధవరావు, నారాయణ, మూర్తి, జయకృష్ణ, కృష్ణ, సత్యం
దుస్తులు : సయ్యద్
స్టిల్స్ : ఈశ్వరబాబు పబ్లిసిటీస్ : నవరంగ్
రికార్డింగ్ : టి. రామచంద్రరావు, రాజారామ్
పాటలు, రీరికార్డింగ్ : స్వామినాథన్
ప్రొడక్షన్ ఎక్జిక్యూటివ్ : ఎస్.పి. వెంకన్నబాబు
ప్రొడక్షన్ మేనేజర్స్ : శ్రీనివాసరావు, వెంకట్రావు
లాబొరేటరీ : విజయాలాబొరేటరీ
ప్రొసెసింగ్ : ఎస్.ఆర్. రంగనాధన్
స్టూడియో : ఏ.వి.ఎమ్. ప్రసాద్
అసోసియేట్ డైరెక్టర్ : పి.డి. ప్రసాద్

కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
టి. మాధవరావు

నిర్మాత
కె. వెంకట్రామరాజు



జయలక్ష్మీ ఆర్ట్సు వారి

తాళిబొట్టు